# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 15-రెండు ఇండ్లను గూర్చిన కథ

## (The Story of Two Houses)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color



## *15-రెండు ఇండ్లను గూర్చిన కథ*

## (The Story of Two Houses)

*మత్తయి 5:1-11*

చాలా సార్లు ఒక ప్రాముఖ్యమైన సత్యమును చెప్పుటకు యేసు కథల ద్వారా వివరించును. రెండు ఇండ్లకు సంబంధించిన కథ, ఇది పురుషులు స్త్రీలు మరియు బాలురు బాలికలు తమతమ జీవితములను దేవుని వాక్యము మీద కట్టుకొనుటకు ఎంత ప్రాముఖ్యమైనదో మనకు తెలియపరచుచున్నది.

ఈ రెండు ఇళ్ళుకూడా ఒకేవిధముగాఉన్నవి. రెండు ఇళ్ళలో కూడా చాలా అందమైన గదులు ఉన్నవి. అయితే ఒక పెద్ద తేడా ఉన్నది. అదేమంటే ఒకటి రాతి మీద కట్టబడినది మరియొకటి ఇసుకమీద కట్టబడినది. గాలివాన వచ్చువరకు రెండు ఇండ్లు బాగానే ఉన్నవి. గాలివాన వచ్చినప్పుడు రాతిమీద కట్టబడిన ఇల్లు తట్టుకొని నిలబడగలిగినది. అయితే ఇసుకమీద కట్టబడిన ఇల్లు తుడిచిపెట్టుకొని పోయినది. దేవుని వాక్యములో యేసు "రాయి"గా పిలువబడెను. రక్షించబడుటకు ఆయన మీద మనలను మనము కట్టుకొనవలసియున్నది.

ప్రార్థన

ప్రియమైన యేసు, నాహృదయమును తీసికొని దానికి నీవు తర్ఫీదును ప్రసాదించు. ఎల్లప్పుడు నీమీద నా విశ్వాసమును కట్టుకొనుట నాకు బోధించుచుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 1:29 ఈ వాక్యములో యోహాను యేసును గురించి మాట్లాడుచున్నాడు.

" ఇదిగో, లోకపాపమును మోసికొనుపోవు దేవుని గొఱ్ఱెపిల్ల."

# తేనెటీగ



కీటక ప్రపంచంలో తేనెటీగ గొప్ప నిర్మాణచాతుర్యముగలదిగా ఉన్నది. అనేక తేనెటీగలు నివసించునట్లుగా ఎంతో క్లిష్టమైన తమ తుట్టెను అవి నిర్మించును.

బండమీద తమ ఇంటిని నిర్మించిన బుద్ధిమంతునివలే తేనెటీగలు తమ తుట్టెను దృఢమైన మంచి స్థలములో నిర్మించవలెను. లేనిచో బుద్ధిహీనుని పాడైన ఇంటి మాదిరిగాను తేనె తుట్టె నేలపై పడి పాడగును.



కీరనలు 62:1,2

## కీర్తన 62

సంగీత నాయకునికి . యెదూతూను రాగం.

దావీదు కీర్తన.

1 దేవుడు నన్ను రక్షించాలని నేను సహనంతో వేచి
ఉంటాను.
2 దేవుడు నా కోట. దేవుడు నన్ను రక్షిస్తున్నాడు.
పర్వతం మీద ఎత్తయిన నా క్షేమస్థానం దేవుడే.
మహా సైన్యాలు కూడా నన్ను ఓడించలేవు.



Translated by CLCI Bible College - Nidubrolu